# అర్హులందరికీ రుణమాఫీ చేయాలి

- తాసీల్దార్ కార్యాలయాల ఎదుట రైతులు, సీపీఎం నాయకుల ధర్నా
- సర్కారు తీరుపై ఆగ్రహం



గద్వాల : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



అమరచింత యూనియాన్ బ్యాంక్ ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు, సీపీఎం నాయకులు

గద్వాల, ఆగస్టు 29 : అర్హులైనా రైతులందరికీ రుణ మాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ అర్హులందరికీ చేయాలన్నారు. లేనిప క్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామ కృష్ణ, వీరేశ్, అశోక్, నర్సింహా, ఎల్లప్ప, మల్లేశ్, మహేశ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

***అమరచింతలో..***

అమరచింత, ఆగస్టు 29 : ఆంక్షలు లేకుండా రూ.2ల క్షల రుణమాఫీ చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ గోపి, సీపీఎం జిల్లా నాయకులు వెంకటేశ్, అజయ్, రమేశ్ డిమాండ్ చేశారు. గురువారం వారు మండల కేంద్రం లోని యూనియాన్ బ్యాంక్ ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బుచ్చన్న, శ్యాంసుందర్, రాఘవేంద్ర, శ్రీనివాసులు పలువురు రైతులు ఉన్నారు.

***షరతులు పెట్టొద్దు..***

గట్టు, ఆగస్టు 29 : షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు వీవీ నర్సింహా కోరారు. సీపీఎం నాయకులు స్థానిక తాసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించి తాసీల్దార్ సరితారాణికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నర్మద, ఆంజనేయులు, తిమ్మప్ప, శాంతన్న, జయన్న, ఆంజనేయులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

***రాజోళిలో..***

రాజోళి, ఆగస్టు 29 : అర్హులందరికీ రుణమాఫీ చేయాలని గురువారం రాజోళి తాసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా చేపట్టారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతులు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

***ఆత్మకూరులో..***

ఆత్మకూరు, ఆగస్టు 29 : ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రకారం రైతులందరికీ బేషరతుగా రుణమాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రాజు అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్‌బీఐ ఎదుట రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు.

***పాన్‌గల్‌లో..***

పాన్‌గల్, ఆగస్టు 29 : షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బాల్యానాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట ఆయన రైతులతో కలిసి ధర్నా చేపట్టారు.

***కొత్తకోటలో..***

కొత్తకోట, ఆగస్టు 29 : రుణమాఫీపై ప్రభుత్వం మాట మార్చకుండా అర్హులందరికీ చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.



ఆత్మకూరు బ్యాంక్ ఎదుట ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

# ఇష్టారీతిగా ఫీజులు వసూలు చేయొద్దు

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి


రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, ఆగస్టు 29 : డెంగీ, మలేరియా వ్యాధి లక్షణాలతో రోగులు ప్రైవేట్ దవాఖానకు వస్తే తప్పకుండా రక్త నమూనాలు ఎలిజా పరీక్షకు పంపాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సుధా నర్సింగ్, సృష్టి ప్రైవేట్ దవాఖానలను ఆయన తనిఖీ చేశారు. రోగుల నుంచి ఇష్టారీతిగా ఫీజు వసూలు చేయొద్దని సూచించారు. తప్పనిసరి అయితే తప్పా గర్భిణులకు సిజేరియన్ చేయొద్దని వైద్యులకు సూచించారు. రోగులను కలిసి ఆరోగ్య పరిస్థితి, ఫీజుల వసూలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫీజుల సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని, గర్భిణులు ప్రసవానికి వస్తే సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. ఇప్పటి వరకు జరిగిన ప్రసవాల రిజిస్టర్‌ను ఆయన పరిశీలించారు. సెల్లార్‌ను కేవలం వాహనాల పార్కింగ్‌కు మాత్రమే ఉపయోగించాలని, ఇతర అవసరాలకు ఉపయోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సృష్టి దవాఖాన సెల్లార్‌లో ఎక్స్‌రే గది ఉండడం, ఆక్సిజన్ సిలిండర్లు, ఇతర సామగ్రి ఉండటాన్ని గమనించి మున్సిపల్ ఇంజినీర్‌ను పిలిపించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

***మెనూ ప్రకారం భోజనం అందించాలి..***

వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. గురువారం జంగిడిపురం ఎస్సీ ప్రీమెట్రిక్ బాయ్స్ హాస్టల్‌ను కలెక్టర్ సందర్శించారు. డైనింగ్ హాల్, ఇతర మౌలిక సదుపాయాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారి నుషితను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలన్నారు.

***అధికారులు సమాయత్తం కావాలి..***

వనపర్తి టౌన్, ఆగస్టు 29 : స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రిజర్వేషన్ల కేటాయింపు పూర్తవ్వగానే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని, అందుకు అవసరమైన కసరత్తును పకడ్బందీగా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీపీవో రమణామూర్తి, జెడ్పీ సీఈవో యాదయ్య, డీఆర్డీవో ఉమాదేవి, డీఎల్‌పీవో రఘునాథ్, సీఈవో నాగేంద్రం ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

గద్వాల, ఆగస్టు 29 : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సిద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి సూచించారు. గురువారం ఆయన కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈవోలు, డీపీవోలు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వచ్చే నాలుగు లేదా ఐదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ముందుగా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఎంపీటీసీ, జెడ్పీటీసీ, చివరిగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ప్రక్రియను చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 6న ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువరించి అభ్యంతరాలు స్వీకరించాలని, సెప్టెంబర్ 21న తుది ఓటరు జాబితా వెలువరించాల్సి ఉంటుందన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 600 ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. 650 దాటితే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. వీసీలో కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీపీవో శ్యాంసుందర్, ఆర్డీవో రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

***తెలుగుభాష ఎంతో గొప్పది***

గద్వాల టౌన్, ఆగస్టు 29 : పట్టుదలతో ముందుకు సాగితే సాధించనిది ఏదీ ఉండదని కలెక్టర్ సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం తెలుగుభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎంఏఎల్‌డీ స్టూడెంట్స్ వాయిస్ కళాశాల మ్యాగజైన్‌ను, జాతీయ అంతర్జాల ఆన్‌లైన్ క్విజ్ పోటీ స్పార్క్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కలందర్‌బాషా, వైస్ ప్రిన్సిపాల్ చంద్రమోహన్, అధ్యాపకులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత


సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న చిన్నారెడ్డి

పెద్దమందడి, ఆగస్టు 29 : మండలంలోని దొడగుంటపల్లికి చెందిన రాంబాబుకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును గురువారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి, వెంకటేశ్, రాములు తదితరులు ఉన్నారు.

***కిడ్నీ సమస్య బాధితురాలికి..***

గోపాల్‌పేట, ఆగస్టు 29 : మండలంలోని తాడిపర్తికి చెందిన హైమావతి(45) కిడ్నీ సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్నది. వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, మంజూరైన రూ.50వేల చెక్కును ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


వార్డులో పర్యటిస్తున్న డాక్టర్ పరిమళ

మదనాపురం, ఆగస్టు 29 : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ పరిమళ అన్నారు. గురువారం మండలంలోని నర్సింగాపురం గ్రామాన్ని మండల వైద్య సిబ్బందితో కలిసి డెంగీ వ్యాధిగ్రస్తుల నివాసాలను సందర్శించారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ భవానీ, సూపర్‌వైజర్ రాణి, జిల్లా ఏఎల్‌వో టీం సభ్యుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

***ఇంటింటి ఫీవర్ సర్వే***

కొత్తకోట, ఆగస్టు 29 : పట్టణంలో గురువారం జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి పరిమళ ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పలు వార్డుల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఆమె వెంట వైద్యాధికారి హసియాబేగం, వైద్య సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★ మహబూబ్‌నగర్, భగీరథ కాలనీ, E/F, 200 చ.గ.ల ప్లాటు అమ్మబడును, కంపౌండ్ వాల్, గేటు కలదు, క్లియర్ టైటిల్ సంప్రదించండి సెల్: 6301465612
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

## పేదింటి ఆడపడుచులకు అండగా ప్రభుత్వం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి


కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

గద్వాల, ఆగస్టు 29 : పేదింటి ఆడపడుచులకు అండగా ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మల్దకల్ మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 243 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని బీరెల్లి చౌరస్తాలో జరుగుతున్న జంక్షన్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. భవిష్యత్‌లో గద్వాల పురపాలక సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. అనంతరం ఎలక్ట్రీషన్ డెవలప్‌మెంట్ శిక్షణ పొందిన 40మంది యువతకు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో సర్టిఫికెట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్ మురళి, నరహరి, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## డీసీవోకు సన్మానం

గద్వాల అర్బన్, ఆగస్టు 29 : జిల్లా సహకార అధికారి ప్రసాద్‌రావు బదిలీ సందర్భంగా గురువారం కలెక్టరేట్‌లోని డీసీవో చాంబర్‌లో ఆయనను ఘనంగా సన్మానించారు. ఉమ్మడి పాలమూరు పీఏసీసీఎస్ ఫోరం అధ్యక్షుడు, అయిజ సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్‌రెడ్డి హాజరై ఆయన చేసిన సేవలను కొనియాడారు.

# బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ


బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

పెద్దమందడి, ఆగస్టు 29 : మండలంలోని పామిరెడ్డిపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందగా, గురువారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి దవాఖానకు వెళ్లి మృతదేహాలకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి అధైర్యపడొద్దని, అండగా ఉం టామని భరోసా కల్పించారు. మంత్రితోపాటు బీఆర్‌ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, రమేశ్‌గౌడ్, నందిమల్ల అశోక్, రహీం, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, ఎండీ గౌస్, వాహీద్, రాము, సుబ్బు, రామస్వామి, శ్రీను, మన్నెపురెడ్డి, నాగేంద్రరావు, వెంకటయ్య తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

***పలువురు బాధితులకు..***

వనపర్తి టౌన్, ఆగస్టు 29 : జిల్లా కేంద్రంలోని 23వ వార్డుకు చెందిన మురళీధర్‌రెడ్డి సతీమణి లలితమ్మను గురువారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇటీవల జయచంద్రారెడ్డి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు.

# ఘనంగా తెలుగుభాషా దినోత్సవం


తెలుగు అక్షర మాలను ప్రదర్శిస్తున్న చిన్నారులు

కొత్తకోట, ఆగస్టు 29 : మండలంలోని పామాపురం ప్రాథమిక పాఠశాలలో గురువారం తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రవి మాట్లాడుతూ.. తెలుగుభాషా అభ్యున్నతికి గొడుగు రామ్మూర్తి ఎంతో కృషి చేశారన్నారు.

***అయిజలో..***

అయిజ, ఆగస్టు 29 : పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉన్నతి కార్యక్రమంలో భాగంగా అక్షరమాలను విద్యార్థులతో ప్రదర్శించారు. అనంతరం క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మహేందర్, హెచ్‌ఎం మహేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

- గద్వాల కలెక్టర్ సంతోష్


ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల టౌన్, ఆగస్టు 29 : విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. క్రీడామాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో అంతర్జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. కలెక్టర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందచేసి ప్రతిజ్ఞ చేయించారు. అలాగే జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాశాఖ అధికారి బీఎస్ ఆనంద్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు, కోచ్‌లు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

***ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి***

వనపర్తి టౌన్, ఆగస్టు 29 : హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్‌ను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉద్యోగులకు స్నేహపూర్వక క్రీడా పోటీలను నిర్వహించారు. కలెక్టర్ క్రికెట్ ఆడి ప్రారంభించారు. అనంతరం హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ వెల్ఫేర్ అధికారి సుధీర్‌రెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్, వ్యాయామ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

***భారతరత్న ఇవ్వాలి..***

హాకీ లెజెండ్ ధ్యాన్‌చంద్‌కు భారతరత్న ఇవ్వాలని ఉద్యోగ, ప్రజా సంఘాల నేత రాజారాంప్రకాశ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. గిడుగు వెంకట రమణామూర్తి పంతులు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

***అయిజలో క్రీడాపోటీలు..***

అయిజ, ఆగస్టు 29 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ చాటాలని హెచ్‌ఎం తిమ్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మేడికొండ జెడ్పీహెచ్‌ఎస్‌లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడా జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అండర్-14 కబడ్డీ పోటీలను నిర్వహించారు. అంతకు ముందు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

***వడ్డేపల్లిలో..***

వడ్డేపల్లి, ఆగస్టు 29 : శాంతినగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ రమా ఓబులేశ్ ఆధ్వర్యంలో జాతీయక్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, ఏడుకొండలు. జీవ జయరాజు, ప్రదీప్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

***ఎర్రవల్లి చౌరస్తాలో..***

ఎర్రవల్లి చౌరస్తా, ఆగస్టు 29 : ఎర్రవల్లి చౌరస్తాలోని సరస్వతీ పాఠశాలలో గురువారం క్రీడాదినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో అశోక్‌కుమార్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ జితేందర్, డీవైఎస్‌వో ఆనంద్, రిటైర్డ్ ఎంఈవో రాజు, బండల వెంకట్రాములు, వీర వసంతరాయుడు, రవి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

***గోపాల్‌పేటలో..***

గోపాల్‌పేట, ఆగస్టు 29 : తెలుగు భాష, క్రీడా దినోత్సవాన్ని రేవల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. గిడుగు వెంకట రామ్మూర్తి, హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.


మేడికొండలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

## శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించాలి

- ఎస్పీ తోట శ్రీనివాసరావు



మాట్లాడుతున్న ఎస్పీ తోట శ్రీనివాసరావు

గద్వాల అర్బన్, ఆగస్టు 29 : పండుగల సందర్భంగా జిల్లాలోని ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించాలని ఎస్పీ తోట శ్రీనివాసరావు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నెలవారి నేర సమీక్షలో ఆయన మాట్లాడారు. విచారణలో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలని, పోక్సో, ఎస్సీ, ఎస్టీ, గ్రీవెన్స్ కేసుల్లో త్వరితగతిన విచారణ పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయాలన్నారు. సమావేశంలో డీఎస్పీ సత్యనారాయణ, సైబర్ క్రైం డీఎస్పీ సత్తయ్య, సీఐలు రవిబాబు, టాటాబాబు, గద్వాల ఇన్‌చార్జి సీఐ నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు నమ్మొద్దు

- వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, ఆగస్టు 29 : సామాజిక మాధ్యమాల్లో చేసే అసత్య ప్రచారాలు, పుకార్లను నమ్మవద్దని ఎస్పీ రావుల గిరిధర్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యలుంటే వెంటనే డయల్ 100, పోలీస్ కంట్రోల్ రూం 6303923200 నెంబర్ లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మత ఘర్షణలు సృష్టించినా, లా అండ్ ఆర్డర్ సమస్యకు కారణమైనా కఠిన చర్యలతోపాటు పీడీ యాక్టును కూడా అమలు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.

## నష్టపరిహారం అందజేయాలి

ఖిల్లాఘణపురం, ఆగస్టు 29 : నష్టపరిహారం అందలేదని ఇటీవల కలెక్టర్‌కు పలువురు రైతులు ఫిర్యాదు చేశారు. దీంతో గురువారం మల్కాపూర్, పర్వతాపూర్ గ్రామాల్లో భూమి కోల్పోయిన రైతులతో అధికారులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. మల్కాపూర్‌లోని 127 సర్వే నెంబర్‌లో భూమి కోల్పోయిన రైతుల జాబితాలో అమరేందర్‌రాజు, బీసం రాధా అమర్ పేర్లు లేకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది పేర్లు వచ్చి, మరికొంత మంది పేర్లు రాకపోవడంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాల్వ పనులు పూర్తయ్యి కేవలం 150 మీటర్ల పని మాత్రమే మిగిలిందని, పెండింగ్ పనులు పూర్తిచేస్తే రైతులందరికీ సాగునీరు అందించవచ్చన్నారు. అదేవిధంగా పర్వతాపూర్ శివారులోని 186 సర్వే నెంబర్‌లో కొంతమంది భూమి కోల్పోయారని నోటీసులు జారీ చేశారని, భూమి కోల్పోయిన రైతులకు ఎందుకు పరిహారం ఇవ్వలేదని ప్రశ్నించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## రుణమాఫీకి వివరాలను ఇవ్వాలి

అయిజ రూరల్, ఆగస్టు 29 : రుణమాఫీ కాని రైతులు తమకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి జనార్దన్ సూచించారు. గురువారం మండలంలోని ఎక్లాస్‌పురం, బింగిదొడ్డి గ్రామాల్లో పర్యటించి రైతువేదికల వద్ద రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. ప్రధానంగా రెండు లక్షలలోపు రుణం ఉండి సాంకేతిక కారణాల వల్ల మాఫీ కాని రైతులు బ్యాంక్ ఖాతా, ఆధార్, పట్టాదారు పాసు పుస్తకం, రేషన్‌కార్డు వివరాలను సేకరించారు.

## భూములను కాపాడాలి

వనపర్తి టౌన్, ఆగస్టు 29 : జిల్లాలోని భూదాన్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని గురువారం సర్వోదయ మండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో భానుప్రకాశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 41వేల ఎకరాల భూదాన్ భూములు ఉండగా, అందులో 10వేల ఎకరాలను పంపిణీ చేశారని, మిగతా 31వేల ఎకరాలు అన్యాక్రాంతానికి గురయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో సర్వోదయ మండలి జిల్లా అధ్యక్షుడు జె.రమేశ్, కమిటీ సభ్యులు శ్రీరామ్, గోపాల్, గోపాలకృష్ణ, బాలస్వామి, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## అమ్మ పేరుతో ఒక మొక్క


మొక్క నాటుతున్న విద్యార్థులు, కళాశాల డీన్

పెద్దమందడి, ఆగస్టు 29 : మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాలలో గురువారం 'అమ్మ పేరుతో ఒక మొక్క' వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఆవరణంలో అసోసియేట్ డీన్ పిడిగం సైదయ్య, ప్రొఫెసర్లు విద్యార్థులతో కలిసి వంద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీన్ సైదయ్య మాట్లాడుతూ ప్రతి వ్యక్తి కనీసం తాను పీల్చుకుంటున్న ఆక్సిజన్‌కు సమానమైన ఆక్సిజన్ ఇచ్చేలా సంవత్సరానికి 6మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో వోఎస్‌పి రాజశేఖర్, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్లు విద్య, బేబీరాణి, ప్రొఫెసర్లు షాహనాజ్, పూర్ణిమ మిత్రా, శ్రీనివాస్, గౌతమి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ఎర్రవల్లి చౌరస్తా, ఆగస్టు 29 : ఎర్రవల్లి మండలంలోని ఆర్-గార్లపాడు పాఠశాలలో గురువారం మహిళా శిశు సంక్షేమశాఖ, చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ లీగల్ ఆఫీసర్ శివ హాజరై మాట్లాడారు. ఆడపిల్లలను భారంగా కాకుండా బాధ్యతగా చదివించాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## నాగవరంలో కమ్యూనిటీ కాంటాక్ట్

వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరంలో డీఎస్పీ నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. వాహనాలను తనిఖీ చేసి ధ్రువపత్రాలను పరిశీలించారు. నెంబర్‌ప్లేట్ లేని 20 వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో సీఐ నాగభూషణం, రూరల్ ఎస్సై, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.